# ప్రభురాత్రి భోజనం
# The Lord's Supper

**వాక్య భాగం-1 :** కొరింథీ. 10:14-22; 11:17-33.

## ఉపోద్ఘాతం

ఈ వాక్యభాగములో రచయిత శైలిని అనుసరించుట కొరకు దయచేసి 4వ భాగం, రెండవ పాఠం, ఉపోద్ఘాతంలో ఉన్న 5వ విషయాన్ని చూడండి. లైంగిక దుర్నీతి యొక్క క్రైస్తవ నీతి సూత్రాన్ని పరచయం చేయడానికి పౌలు కొరింథీ సంఘంలో లైంగిక జారత్వాన్ని గూర్చిన వాస్తవ పరిస్థితిని తెలియజెప్పాడు. ఒక స్త్రీ మరియు ఒక పురుషుడు వివాహం చేసుకున్న తర్వాత వారి మధ్యలో ఉండే లైంగిక సంబంధం మాత్రమే నైతికమైనది అని మనం నేర్చుకున్నాం. అంతే -దాని కంటే ఎక్కువ లేదు తక్కువ లేదు.

అతడు పరిచయం చేసిన "నైతిక సహవాసం" అనే దానిని వెంబడించటానికి అతడు మరొక వాస్తవ సందర్భాన్ని ఎనుకున్నాడు. ప్రభురాత్రి భోజనంలో పాలుపంచు కోవడంలో **సహవాసం కానిది** ఏదో ఆ సందర్భమే ఇది (11:17-33). ఈ వృత్తాంతం గూర్చిన మన అధ్యయనం "చారిత్రాత్మక విశ్లేషణ" అనే శీర్షిక క్రింద చేయబడింది. ఇప్పుడు మనం వ్యాఖ్యానశాస్త్రమును (లేఖనం మనకు ఏం భావాన్నిస్తుంది) చదువు తున్నప్పటికి, మనం ఇంకా కొంత చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణను చేస్తాం. ఆలోచన లేదా ఆలోచనల వరుస వాటి చారిత్రాత్మక ఏర్పాటులో గ్రహించ బడాలి. 2వ భాగంలో మనం మన సాహిత్యపరమైన విశ్లేషణను చేసాం. విశాల దృక్పథంలో అక్కడ జరుగుతున్న దానికి అతడు ఏం చెప్పాడో మనం తెలుసుకోవాలని కోరుతున్నాం. క్రిందివ్వబడినది 2వ భాగం, నాలుగవ పాఠంలోని సంగ్రహణ.

> *1 కొరింథీ. 11:17-33లో మనం చేసిన చారిత్రాత్మక విశ్లేషణలో మనం ఏం నేర్చుకున్నా మంటే ప్రభు రాత్రి భోజనాన్ని తీసుకోవడానికి సంఘమంతయు చేరి వచ్చింది. బహుశ వారు ఈ కూడికను వారంలో మొదటిరోజు కలిగియుండియుంటారు. త్రోయ సంఘములో పౌలు జరిగించిన దానిని అతడు తప్పకుండా కొరింథీ సంఘానికి బోధించి యుంటాడు (అపొ. కార్య. 20:7). గనుక ప్రభురాత్రి భోజనము యొక్క వేదాంతము సంఘానికి తెలుసు మరియు వారు దానిని జరిగించారు. వారి నైతికతలు దుఃఖకరమైనవి (deplorable) అని పౌలు అన్నాడు. వారి కూడికలు మంచి కంటె నష్టాన్ని ఎక్కువ కలిగించాయి. "మీలో కక్షలు కలవని వినుచున్నాను." 1 కొరింథీ. 11:17 అని పౌలు వ్యాఖ్యానించాడు. వారి విభజన (కక్షలు) ఇతర సమస్యలకు దారి తీసిందని అతడు తలంచియుండవచ్చు. దైవ సూత్రాలపై వేదాంతము, నైతికత మరియు సాధకము కలిసి పనిచేయడం వారికవసరం. అతని చివరి ప్రకటన ఏమిటంటే, "నేను వచ్చినప్పుడు మిగిలిన సంగతులను క్రమపరతును." (1 కొరింథీ. 11:34).*
> **సంగ్రహణ ముగించబడింది.**

ఆ ప్రత్యేక పరిస్థితికి గ్రంథకర్త ఏం చెప్తున్నాడో మనం పూర్తిగా విని గ్రహించడానికి ప్రయత్నం చేద్దాం. వారికి ఏమిచెప్పబడినదో దానిలో తెలియజేయబడిన వేదాంతము కొరకు మనం చూస్తున్నాము. ఇప్పుడు మనం దేవునితో, క్రీస్తుతో, పరిశుద్ధాత్మునితో మరియు ఇతర పరిశుద్ధులతో మనమెలా సహవసించగలమో తెలుసుకొనవలసిన అవసరం ఉంది. ప్రభువురాత్రి భోజనములో పాలిభాగస్తులముగా మనమానందించు ఆత్మసంబంధమైన సహవాసమును మనమర్థం చేసుకోవటం ఈ పాఠముయొక్క గురి.

## పాఠం

"కాబట్టి నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారిపొండి" (1 కొరింథీ. 10:14). "కాబట్టి" అనేది మన గత పాఠాన్ని మరియు వాక్య భాగాన్ని సూచిస్తుంది. ప్రత్యేకంగా ఇది "జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి, ఆడుటకు లేచిరి" అనే దానితో వెనక్కి వెళ్లి ఆ వాక్యంతో సంబంధంగలదై వుంది (1 కొరింథీ.10:7). కొరింథులో కొంత మంది సభ్యులు చేస్తుంది ఇదే. ఈ పాఠం కొర్కైన రెండు వాక్య భాగాల మధ్య ఈ సంబంధం వుందని మనం గమనించాల్సిన అవసరత ఉంది. ఆ సంబంధాన్ని ఎప్పుడైతే కలుపుతామో అప్పుడు పౌలు శైలితో లేదా "ఆలోచనా సరళి"తో మనం అతని వెంటే వుంటాం.

సంఘంగా వారు కూడుకున్నప్పుడు తినటం, త్రాగటం ఆపినంత మాత్రాన సంఘానికి సరిపోదు. వారు చేస్తున్నది ప్రభురాత్రి భోజనం **కాదు**. మనం దేవుడు, క్రీస్తు మరియు పరిశుద్ధాత్మను గూర్చి ఈ విషయాన్ని తప్పక అర్థం చేసుకోవాలి. వారు ఇదేనని చెప్పినప్పుడు -ఇదే అవుతుంది, గాని ఇంకొకటి కాదు. ప్రభురాత్రి భోజనం అని మనం అభ్యసిస్తున్న దానిని దైవత్వం అంగీకరిస్తే అదే ప్రభురాత్రి భోజనం. సందేహమే లేదు, పౌలు ఏదైతే అలా ఉండకూడదని చెప్తున్నాడో కొరింథీ సంఘసభ్యులు అలాంటి తమ విందును ప్రభువు రాత్రి భోజనముగా ప్రకటిస్తున్నారు.

> *మీరందరు కూడి వచ్చుచుండగా మీరు **ప్రభువురాత్రి భోజనము చేయుట సాధ్యము కాదు.** ఏలయనగా మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకని కంటె ఒకడు ముందుగా తన మట్టుకు తాను భోజనము చేయుచున్నాడు; ఇందువలన ఒకడు ఆకలిగొనును మరియొకడు మత్తుడగును.*
> *1 కొరింథీ. 11:20, 21.*

"ఏమైయున్నది" (what is) అనే దానిని గూర్చిన సూత్రం బైబిల్లో మనం చదివే వేదాంతాలకు, నైతికతలకు మరియు సాధకములకు అన్వయించబడుతుంది. సంఘమనగా సంఘమే, పన్నెండో అధ్యాయంలో పౌలు మనకు చెప్పేది దేవుని సంఘమై వున్నది. అది క్రీస్తు శరీరము తప్ప మరొకటి కాదు. మన సాధారణ అనుదిన జీవితంలో మనమీ సూత్రాన్ని అర్థం చేసుకుంటాం.

కొబ్బరికాయ కొబ్బరికాయే అవుతుంది. కొబ్బరి కాయలను దేవుడు చేసాడు. యేసు తన సంఘాన్ని దేవుని కొరకు కట్టాడు. ఆయన ఏం కట్టాడో అది సంఘము. మానవాళి దేవుని సంఘాన్ని తయారు చేయలేరు. క్రైస్తవులు ఆయన సంఘమై వున్నారు మరియు మనం దేవుడు ముందుగానే ఉద్దేశించిన విధానంలో పని చేస్తాము. లేదంటే మనం మానవాళి జ్ఞానం చేత కట్టబడి, పరిపాలించబడుతున్న ఒక వ్యవస్థగా వుంటాము. దేవుని జ్ఞానం నుండి మానవుని జ్ఞానాన్ని స్పష్టంగా చిత్రీకరిస్తూ పౌలు ఈ పత్రికను ప్రారంభించాడు. దయచేసి 1 కొరింథీ. 1:19-25, 31; 2:4-10; 3:11, 18-21 చదవండి. ఈ పత్రికలలో అతడు పరిచయం చేసిన ఒక్కొక్క అంశం దేవుని జ్ఞానానికి విరుద్ధంగా ఉన్న మానవుని జ్ఞానం అనే దాని వెలుగులో చర్చించబడింది. క్రైస్తవ్యంలో ఎవరు సరైనవారు లేదా ఎవరు తప్పు అనేది ప్రశ్న కాదు. అదెలా ఉండాలని దేవుడు చెప్పాడు? అనేది ప్రశ్న, “మేము సత్యమునకు విరోధముగా ఏమియు చేయనేరము గాని, సత్యము నిమిత్తమే సమస్తమును చేయుచున్నాము” (2 కొరింథీ. 13:8).

యేసు ప్రభురాత్రి భోజనాన్ని ముందుగానే వివరించి చూపాడు. అదెప్పుడు తినాలి, ఏం తిని, త్రాగాలి మరియు మనం పాలుపుచ్చుకొనుచుండగా ఏం ఆలోచించాలో మరియు భావించాలో ఆయన మనకు వివరించాడు. ఈ పాఠం యొక్క రెండు వాక్య భాగాలలోను పౌలు తెలియజేసిన సంగతి ఇదే. ప్రభురాత్రి భోజనం అను ప్రత్యేక విధానంలో వాస్తవముగా మనం దేవుని ఆరాధిస్తున్నట్లయితే మన హృదయాలలో, మనస్సులలో ఏం జరుగుతుందో మొదటి వాక్య భాగం -10:14-22, వివరిస్తుంది. రెండవ వాక్య భాగం ఉదహరించే సంగతి ఏమంటే -సహవాసం గనుక జరగకపోతే అది ప్రభురాత్రి భోజనం కాదు. సంఘం కొరకు ఒక వ్యక్తి అన్నీ నెరవేర్చే చోట ఉన్న సహవాసం ప్రభురాత్రి భోజనం కాదు. యేసు ముందుగా వివరించి చూపిన దానిలో ప్రతి క్రైస్తవుడూ చేరియున్నాడు. ఇది వారంలో మొదటి రోజున ప్రదర్శించబడే ఆచారం మాత్రం ఖచ్చితంగా కాదు. ఆచార వ్యవహారం సహవాసం కాదు; కాబట్టి, కొరింథులో కొంత మంది సభ్యులు జరిగిస్తున్నది ప్రభురాత్రి భోజనానికి ఏమాత్రం దగ్గరగా లేదు. మనం మనుష్యుని జ్ఞానానికి విరుద్ధంగా ఉన్న దేవుని జ్ఞానాన్ని గూర్చి మాట్లాడుతున్నాం.

1 కొరింథీ. 11:17-34లో ఉన్న వృత్తాంతం క్రీస్తు శరీరము సమాజముగా కూడుటను గూర్చి (లూకా 22:19, 20; అపొ. కార్య. 2:42; 20:7). మన పాపాల కొరకు యేసు తనను తాను బలి అర్పించుకోవడానికి ముందు యూదుల పస్కావిందు చేయుటకు పన్నెండు మందితో కూడిన సమయంలో ఆయన ఈ సిద్ధాంతాన్ని బయలుపరిచాడు (లేవీయ. 23:1-8). పస్కా పండుగ ఎల్లప్పుడూ వారంలో చివరి రోజున జరిగేది, అంటే సబ్బాతు రోజైన శనివారం. నజరేయుడైన యేసు రక్తంలోను మరియు శరీరంలోను పాలుపంపులు పుచ్చుకోవడానికి క్రైస్తవులు కూడుకొను రోజుగా మన రాజు మరియు రక్షకుని చేత ఆదివారం నియమించబడింది. మన పాపాల కోసం సిలువపై శ్రమపొందిన యేసును జ్ఞాపకం చేసుకుంటున్నట్లుగా లోకానికి చూపిస్తాం (1 కొరింథీ. 11:23-26; 2 కొరింథీ. 5:21).

> *బుద్ధిమంతులతో మాటలాడినట్లు మీతో మాటలాడుచున్నాను; నేను చెప్పు సంగతిని మీరే ఆలోచించుడి. మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచుకొనుటయే గదా? -మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా?*
> *1 కొరింథీ. 10:15, 16.*

కింగ్ జేమ్స్ అనే ఇంగ్లీషు బైబిల్‌లో అనువాదకులు పాలుపుచ్చుకొనుట అనే స్థలంలో “సహవాసం” (రొట్టె ద్రాక్షరసములో పాలుపుచ్చుకొనుట) అనే పదాన్ని వాడారు. ఈ రెండు పదాలకు వాడబడిన గ్రీకు పదం “కొయినోనియా” (koinonia). ఒక వాక్యంలో పదాలు ఏ భావం రావాలని రచయితలు భావిస్తారో ఆ పదాలు ఆ భావాన్ని ఇచ్చేవైయుండగా, ఈ పదం వివిధ సందర్భాలలో ఎలా వాడబడిందో చూడటానికి సహాయపడవచ్చు. ఈ పదాన్ని సరిగ్గా అర్థం చేసుకోవటం చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకంటే, సహవాసం (రొట్టె ద్రాక్షరసములో పాలుపుచ్చుకొనుట) లేని చోట ఉండేది ప్రభురాత్రి భోజనం కాదు. ఈ క్రింద చెప్పబడిన నిర్వచనాలు The Expanded Vine's Dictionary of New Testament Words (ది ఎక్స్‌పాండెడ్ వైన్స్ ఎక్స్‌పోజిటరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్) నుండి తీసుకోబడ్డాయి.

1. కొయినోనియా అనే గ్రీకు పదం కొయినోస్ అనే దానిలో మూలాన్ని కల్గియుంది, దీని అర్థమేమిటంటే **(సమిష్టి)** (common). మొదటి సంఘం వారి భౌతిక సంపదలను **సమిష్టిగా** పంచుకున్నారు (అపొ. కార్య. 2:44). “విశ్వసించిన వారందరును ఏకహృదయమును ఏకాత్మయుగలవారై యుండిరి (గ్రీకు. సూకే -ప్రాణం). ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను.” (అపొ. కార్య. 4:32). యెరూషలేములోని మొదటి సంఘం అంతయు **సమిష్టిగా** కలిగియుందని ఈ లేఖనాల నుండి మనకర్థమవుతుంది. ఇది భౌతిక అవసరతలను, వారి హృదయాన్ని మరియు ప్రాణాన్ని కలుపుకొనియుంది. “మన అందరి విశ్వాస విషయములో నా నిజమైన కుమారుడగు తీతుకు” (తీతు. 1:4) అంటూ పౌలు **సమిష్టిగా** ఉన్న విశ్వాసాన్ని గూర్చి మాట్లాడాడు. క్రైస్తవులు యెరూషలేమును విడిచిపెట్టి వివిధ స్థలాలలో సంఘాలను స్థాపించిన తర్వాత కూడా భౌతిక మరియు ఆత్మీయమైన రెండు సంగతులలో సమిష్టిగా పంచుకోవడమనే ఈ సూత్రం ఇంకా ఉపయో గించబడుతూనే ఉంది. అయితే, భౌతికంగా పంచుకునే సందర్భంలో, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇది జరిగించబడింది. రోమా 15:27లో, పంచుకోవటం అనేది కొయినోనియా అనే దాని మూలం నుండి తర్జుమా చేయబడింది (ఎకొయినోనెసన్ -పాలుపుచ్చుకోవటం).

2. 1 తిమోతి 5:22 లోను మరియు క్రింద ఉన్న లేఖనాలలోను ఉన్న పంచుకోవడం అనే దానికి కొయినోనియో అనేది గ్రీకు పదం. "పరుల పాపములలో పాలివాడవై యుండకుము." 2 యోహాను 11వ. చూడండి.

   ఎ. హెబ్రీ. 2:14. "కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గల వారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింప చేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడ రక్త మాంసములలో పాలివాడాయెను." ప్రభు **రాత్రి భోజనంలో దేవుడ్ని ఆరాధించే సమయంలో మనం ఖచ్చితంగా గుర్తు చేసుకుని పాలు పుచ్చుకునేది యేసు మరణించిన విధానంలో ఉన్న ఆయన త్యాగమే. మనం జ్ఞాపకం చేసుకోవటం కంటే ఎక్కువ చేస్తాం. యేసుకు జరిగిన ఈ విషయంలో మనం సహవాసాన్ని కలిగియుంటాం.**

   బి. 1 పేతురు 4:13. "క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహా నందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి." ఇది ప్రభురాత్రి భోజనంలో ఉన్న సహవాసం కాదు, అవిశ్వాసుల మధ్య మన అనుదిన జీవితాల కోసం ఉదహరించబడిన యేసుక్రీస్తు యొక్క శ్రమతో సహవాసమై వుంది. దేవుని యొద్ద నుండి వచ్చే ఆదరణ యేసు శ్రమలతో ఉన్న మన సహవాసాన్ని వెంబడిస్తుంది (2 కొరింథీ. 1:3-7).

3. సున్‌కొయినోనియో (sunkoinoneo) అనే గ్రీకు పదం ఫిలిప్పీ. 4:14లో "పాలు పుచ్చు కొనుట"గా తర్జుమా చేయబడింది. "సున్" అంటే "తో" అని అర్థం. "వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించు వానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను (కొయి నొనియా)" (గలతీ. 6:6). ఒక బోధకునికి గాని లేదా ఒక ఉపదేశకునికి గాని ఆర్థికంగా సహాయం చేయాలనే సంఘ నిర్ణయం ఒక సహవాస కార్యక్రమమై వుంది.

4. పరిశుద్ధాత్మతో, క్రైస్తవునికున్న సంబంధాన్ని సూచించడానికి "కొయినొనియో" అనేది సహవాసంగా తర్జుమా చేయబడింది 1 యోహాను 1:3. "పరిశుద్ధాత్మ సహవాసము మీకందరికిని తోడైయుండును గాక" (2 కొరింథీ. 13:14).

   ఎ. 1 కొరింథీ. 1:9. "మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు." **"క్రీస్తునందు" ఉండటమంటే అర్థం ఇదే.** క్రైస్తవులు బాప్తిస్మమందు క్రీస్తుతో కూడ చనిపోయినప్పుడు ఏం జరుగుతుందో మనం ఇప్పుడు అర్థం చేసుకోగలం (రోమా 6:1-4,11). "ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ **దేవునియందు** దాచబడియున్నది" (కొలొస్స. 3:3). "దేవుని యందు" ఉండటం కంటే భూమి మీద "ఆదామునందు" మనం జీవిస్తున్నప్పుడు విషయాలు ఏవీ శ్రేష్ఠంగా ఉండవు. అయితే, అవి శ్రేష్ఠంగా ఎప్పుడు మారతాయంటే, "మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు" (కొలొస్స. 3:4). సహవాసం లేకపోతే మహిమలేదు. మహిమ కొరకైన అవసతర ప్రజలందరికీ ఒక బలమైన స్వాభావిక అవసరతగా వుంది.

   బి. 1 యోహాను 1:7. విశ్వాసుల మధ్యలో ఉండే **సహవాసం** ఈ పదం నుండే తర్జుమా చేయబడినది. గలతీ. 2:9.

కొయినొనియా అను పదం 1 కొరింథీ. 10:16లో సహవాసం (KJV) మరియు పాలుపుచ్చు కొనుట (NIV)గా తర్జుమా చేయబడినది. పైనున్న సందర్భాలలో "సహవాసం" అని వాడబడిన పదం నుండి మనం ఏం అర్థం చేసుకుంటాం?

1. భౌతిక క్షేమం కొరకు పరిశుద్ధులకు ఒకరి పట్ల ఒకరికి **సాధారణ జాగ్రత్త** అనేది వుంది (2 కొరింథీ. 8:8, 9, 13).

2. క్రైస్తవులు యేసుతో **సాధారణ మనస్సును మరియు ఆలోచనలను** పంచు కుంటారు (1 కొరింథీ. 1:10; 2:16).

3. దేవుని సంఘంగా మనం ఒక **సాధారణ విశ్వాసాన్ని** కలిగియుండగా, మనం దేవుని రాజ్యంలో దేవుని "కుమారులు మరియు కుమార్తెలు"గా ప్రస్తుత గుర్తింపును మరియు సహవాసాన్ని ఆనందిస్తాం (1 కొరింథీ. 4:20; 2 కొరింథీ. 5:7, 16, 17; 6:18).

4. క్రీస్తు శ్రమలోని **సహవాసంలో** పాలుపంచుకోవటం అనేది దేవుని యొద్ద నుండి వచ్చే ఆదరణకు ఎలా నడిపిస్తుందో మనం అర్థం చేసుకుంటాం (2 కొరింథీ. 1:5-8).

5. దైవత్వంతో మరియు క్రీస్తు శరీరంలోని తోటి సభ్యులతో ఉన్న క్రైస్తవుల సహవాసం 1 కొరింథీ. 10:17లో "ఒక్క రొట్టె మరియు ఒక్క శరీరం" అనే వేదాంతమై వుంది.

క్రైస్తవుల ఆరాధనలో రొట్టెను విరవటం అనేది క్రీస్తు భౌతిక శరీరంతోను మరియు సిలువపై ఆయన శరీరంలో పొందిన శ్రమతోను ఉన్న సహవాసమై వుంది. మనం దానిని గుర్తుపెట్టుకుని ప్రకటిస్తాం. మనం దానిని గుర్తు పెట్టుకుని ప్రకటిస్తుండగా ఆయన శ్రమలో మనం సహవాసం కలిగియుండే స్థితిలో వున్నాం. యేసు సహించిన కఠిన పరీక్షలో మనం పాలు పొందుతాం. 17వ వచనంలో క్రైస్తవులు క్రీస్తు ఒకే శరీరంగా ఉండే ఆత్మీయ భాగం వైపుకు పాలు కదులుతున్నట్లు

కనబడుతుంది. క్రీస్తు శరీరంవలె సంఘం కూడా ఒక్కటే రొట్టెగా వుంది. ఆ తర్వాత అతడు, "మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచున్నాము" అన్నాడు. సిలువపై యేసు శరీరమొక్కటే వుందని అతడు చెప్తున్నట్లు కనబడుతుంది; మనం విరచు రొట్టె ఒకటే; కాబట్టి, మనం ఒకే శరీరంగా లేదా సంఘంగా ఈ ఒక్క రొట్టెలో పాలు పంపులు పంచుకునే వారమైయున్నాం. "పాలు పంపులు పంచుకోవటం" అనే పదానికి తర్జుమా చేయబడిన గ్రీకు పదం "మెటెకో" (metecho). ఇది రెండు పదాల కలయిక, మెటా -**తో** మరియు ఎకో -**కలిగి యుండుట**. మనం ఆరాధనలో ప్రభురాత్రి భోజనంతో ఏదో కలిగియున్నాం.

పౌలు 18వ వచనంలో "పాలివారు" అనే పదానికి అర్థాన్ని ఉదహరిస్తున్నాడు. "శరీర ప్రకారమైన ఇశ్రాయేలును చూడుడి. బలి అర్పించిన వాటిని తినువారు బలిపీఠముతో పాలివారు కారా?" ఈ పత్రికను చదివేవారు ఇలా చెప్పాల్సి వుంది, "అవును పాలివారే." ఇప్పుడు పౌలు తాను ముందుకుతెస్తున్న విషయాన్ని చూచిస్తున్నాడు. విగ్రహంలో ఏమీ లేదు అర్పణలో ఏమీ లేదు. అయినా సరే, ఒక వ్యక్తి ఒక ఆరాధనలో పాలుపొందుతున్నప్పుడు వారు బలిపీఠంతో "ఒకరైయుంటారు." అదొక వేళ దేవునిదైతే ఆరాధికుడు దేవునితో పాలివాడైయుంటాడు. అదొకవేళ దేవుడు కాకుండా ఇంకేదైనా అయితే అది దయ్యమే. వీటన్నిటిని సాతాను తన దయ్యాలు లేదా దురాత్మలను చురుకుగా ఉంచుట ద్వారా జరిగిస్తున్నాడు. ఒక విగ్రహానికి అర్పింపబడిన భోజనంలో ప్రజలెప్పుడైతే పాలివారవుతారో అప్పుడు వారు దయ్యాన్ని ఎదుర్కొంటారు.

వాక్య భాగంలోని 20వ వచనంలో సహవాసం (కొయినోనియా) అనే పదం మళ్లీకనబడుతుంది. విగ్రహాలను ఆరాధించే ప్రజలు దయ్యముల సహవాసంతో ఉన్నారు. బల్యర్పణ అనేది దయ్యాలతో సహవాసమై వుంది. వారు ఈ కథలో ప్రతినాయకుని (antagonist) వైపున వున్నారు. మళ్లీ 21వ వచనంలో "మెటెకో" (metecho) అనే గ్రీకు పదం వాడబడింది. "ప్రభువు బల్ల మీద ఉన్న దానిలోను దయ్యముల బల్ల మీద ఉన్న దానిలోను కూడ పాలుపొందనేరరు" "ప్రభువునకు రోషము పుట్టించెదమా? ఆయన కంటె మనము బలవంతులమా?" (10:22). ప్రజలందరికీ ఎన్నుకునే హక్కు ఇవ్వబడింది. క్రైస్తవులుగా మనం ఎన్నుకునే అవకాశాన్ని కలిగియున్నాం, అయితే దేవుని ప్రకృతి నియమాలను లేక జీవ నియమాలను సవాలు చేయటం మనకు క్షేమం మరియు లాభదాయకమైనది కాదు (1 కొరింథీ. 9:21).

1 కొరింథీ పత్రికలోని పదవ అధ్యాయంలోని మిగిలిన భాగం ఎనిమిదవ అధ్యాయంలో మనం చేసిన అభ్యాసం చేత అర్థం చేసుకొనబడుతుంది. 4వ భాగం రెండవ పాఠాన్ని చూడండి. ఈ పాఠం యొక్క వృత్తాంత భాగంలో మనం గమనించాల్సిన కొన్ని సంగతులు క్రింద వున్నాయి. ప్రభురాత్రి భోజన సమయంలో దేవుడ్ని ఆరాధించటం అనే పేరు క్రింద జరిగిన ఒక సంఘ కూడిక కథ అది. దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సిలువపై మరణించిన దినమున ఏం జరిగిందో, ఇది దానితో ఉన్న సహవాసం కాదు మరియు దీనిలో అలాంటి నైతికతలు లేవు, కాబట్టి, ఆ కూడిక మంచి కంటే చెడు ఎక్కువ చేసింది (1 కొరింథీ. 11:17).

విభజన సమస్య సంఘంలో వుంది (1 కొరింథీ. 1:10-12). నేడు ఇది సాధారణ సమస్య. చెప్పబడిన దానికంటే మించి కొంత వ్యత్యాసంగా ఉన్న దానిని చెప్పే వ్యక్తి చుట్టూ ప్రజలు తిరుగుతారు. వారు ప్రజల దృష్టిని ఆకర్షించుకుని వారు బోధించేది దేవుని యొద్ద నుండి పొందినదని మరియు ఇంకెవరి చేతనైనా లేదా ఇంకా నిజమైన గుంపు చేత బోధించబడినది దేవుని యొద్ద నుండి వచ్చింది కాదని చెప్తారు. ఈ విధానంలో వారు సత్యాన్ని కలిగి యున్నారని చెప్పుకుంటారు. అందులో వున్న అన్ని వర్గాలతో పాటుగా దేవుని వాక్యాన్ని చదవడానికి బదులు, వారు దేవుని యోగ్యతను కలిగియున్నారని చూపించటానికి తప్పకుండా వేరవ్వాలని భావిస్తారు. "మీలో యోగ్యులైన వారెవరో కనబడునట్లు మీలో భిన్నాభిప్రాయములుండక తప్పదు" (1 కొరింథీ. 11:19) అని పౌలు చెప్పాడు.

యేసు శ్రమతో వున్న సహవాసాన్ని కోల్పోవటమే కాకుండా ఇంకా రెండు సంగతులు సరైనవి కానివి వున్నాయి. "దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరచుదురా?" (1 కొరింథీ. 11:22) అని పౌలు అడిగాడు. సంఘసభ్యుల అన్యోన్య సహవాసం లేదా సహవాసం అనేది ఈ పత్రిక ప్రారంభం నుండి పౌలు చేత తెలియజేయబడినది. 1:10; 2:16; 3:16; 4:7; 5:6; 6:1; 7:22 చూడండి. 8:12లో సంగతి స్పష్టంగా ఉంది; "ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు." దేవుని సంఘంలో ఉన్న సమస్తము ఏదో విధంగా అన్యోన్య సహవాసాన్ని గూర్చి, పాలుపుచ్చుకోవటం గూర్చి లేదా సహవాసం గూర్చి వుంది. ఈ పదాలన్నీ ఒకే గ్రీకు పదం నుండి వస్తాయి, ఆ గ్రీకు పదం ఒక పద మూలాన్ని కలిగి వుంది. అదే "సమిష్టి" అనే పదం.

రొట్టెను గూర్చి చెప్పడానికి మనకు చాలా వుంది. అయితే, "ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని -యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్త నిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను" (1 కొరింథీ. 11:25). ఇప్పుడు మనం ఆలోచించటానికి ఒక క్రొత్త అంశాన్ని కల్గియున్నాం. అది "విలువైన గొప్ప ముత్యాన్ని" వెదికే వారి కొరకైన దేవుని క్రొత్త నిబంధన. వాస్తవానికి, క్రొత్త నిబంధన అనేది దానికదే ఒక పెద్ద అధ్యయనమై వుంది. హెబ్రీ. 8:7-13 చూడండి. మెల్కీసెదెకు క్రమం చొప్పున యేసు క్రీస్తు యాజకత్వాన్ని అర్థం చేసుకుని అభినందించటం, సిలువపై యేసు శ్రమలో

వున్న సహవాసంలో మన తృష్ణను ప్రేరేపిస్తుంది. మన కోసం ఎవరైనా చేసిన త్యాగం నుండి పొందే విలువను మనం ఎంతగా అర్థం చేసుకుంటామో అంతగా మనం వారి త్యాగానికి విలువనిస్తాం. పిల్లలు వారి జీవితాలలో తల్లిదండ్రులు తమ కోసం చేసిన త్యాగాల నుండి ఆనందించనంత వరకూ దానిలోని విలువను వారు అభినందించక పోవచ్చు. మనం అధ్యయనం చేయాల్సిన పత్రిక హెబ్రీ పత్రిక. నేను వ్రాసిన "హెబ్రీయులు" అనే పుస్తకాన్ని చూడండి అది వెబ్సైట్లో కూడా వుంది: www.kingdomofchrist.info

కొరింథీ సంఘంపై వున్న క్రీస్తుయేసు యొక్కఅపొస్తలుడైన పౌలు తీర్పు మన వాక్య భాగంలో వెల్లడించబడింది. "మిమ్మును సిగ్గుపరచవలెనని కాదు గాని నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధి చెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను" 1 కొరింథీ. 4:14 అని అతడు సంఘంతో చెప్పాడు. తీర్పు దినానికి ముందు ప్రభువు చేత తీర్పు తీర్చబడితే ఎలా ఉంటుందో అలాగే అతని పత్రిక వుంది. "మనము తీర్పు పొందిన యెడల లోకముతో పాటు మనకు శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువు చేత శిక్షింపబడుచున్నాము" (1 కొరింథీ. 11:32). ఈ లేఖనాలను బట్టి యేసుకు కృతజ్ఞతలు చెల్లిద్దాం. మనల్ని మనం పరిశీలించుకునే సామర్థ్యంతో మనల్ని నింపినందుకై మనం దేవునికి కృతజ్ఞతలు తెలియజేద్దాం (1 కొరింథీ. 11:28). లేఖనాలను బట్టి మనల్ని మనం పరిశీలించుకుని తీర్పు దినానికి ముందు ప్రభువుతో మనం ఎక్కడ నిలబడతామో తెలుసుకోవాలి (యోహాను 12:47, 48).

## చర్చ కోసం ప్రశ్నలు

1. వాటి అర్థం తెలిసికొనుట కొరకు లేఖన భాగాలను చదివేటప్పుడు మనం ఎందుకని చారిత్రక మరియు సాహిత్యపరమైన విశ్లేషణ వివరంగా చేయాలి?
2. ప్రభురాత్రి భోజనం పట్ల కొరింథీయులు ప్రవర్తిస్తున్న తీరు అరణ్యంలో ఇశ్రాయేలీయుల ప్రవర్తన తీరుకు ఎలా సంబంధించిందిగా ఉంది?
3. "మీరందరు కూడి వచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనము చేయుట సాధ్యము కాదు" అని పౌలు ఏ భావంలో చెప్పగలిగాడు?
4. ప్రభురాత్రి భోజనం అంటే ఏమిటి? దానిని గూర్చిన దేవుని జ్ఞానం ఏమిటి?
5. "ఏమిటి" అనే దృక్పథం ఇతర తత్వాలకు ఎలా సంబంధించినదై వుంది?
6 యేసు శ్రమ కొరకైన ఒక భావన లేకుండా మొదటి రోజున రొట్టెను విరిచి ద్రాక్షా రసాన్ని త్రాగటం "ప్రభురాత్రి భోజనం అంటే ఏమిటి" అనే దానిని వివరిస్తుందా?
7. ప్రభురాత్రి భోజనానికి సంబంధించి "సంఘం కూడుకోవటం" అనేది ఎందుకని ప్రాముఖ్యమైన కారకంగా వుంది?
8. ప్రభురాత్రి భోజనం కాకుండా యేసు శ్రమలో క్రైస్తవులు పాలుపొందే మరొక మార్గం ఏమిటి?
9. "క్రీస్తు నందు" అనే భావానికి చక్కగా సంబంధించే పదాన్ని తెలియజేయండి.
10. సంఘం యొక్క ఆర్థిక సహాయ కార్యక్రమం ఏ భావంలో సహవాసంగా మారింది?
11. పాలివారుగా తర్జుమా చేయబడిన మెటెకో (metecho) అనే గ్రీకు పదాన్ని ఉదహరించటానికి పౌలువాడిన పరిస్థితి ఏమిటి?
12. పాలివారు అనే పదాన్ని అర్థం చేసుకోవడం ఈ పత్రికను చదివే వారికి ఎందుకు ప్రాముఖ్యమై వుండెను?
13. ఒక దయ్యాన్ని ఒక వ్యక్తి నిజానికి ఎలా ఎదుర్కొంటాడు లేదా ఒక వ్యక్తి దయ్యంతో పాలివాడెలా అవుతాడు?
14. దేవుని కంటే బలమైన వారుగా ఒక వ్యక్తి తనను తాను ఎలా కనుపరచుకునే అవకాశం వుంది?
15. కొన్ని గుంపుల వారు దేవుని యోగ్యత తమకుందని చూపించడానికి ఎలా ప్రయత్నిస్తారు?
16. సంఘంలో ఒక పేద సహోదరుడ్ని సిగ్గుపరచటం క్రీస్తుకు వ్యతిరేకమైన పాపంగా ఎలా వుందో వివరించండి.
17. యేసు తన రక్త బలితో ఉన్న సహవాసాన్ని గూర్చి మాట్లాడినప్పుడు పరిచయం చేసిన క్రొత్త అంశాన్ని పేర్కొనండి.
18. తీర్పు దినం కోసం మన సిద్ధపాటులో మనకు సహాయం చేయగలగటానికి మానవులకు దేవుడనుగ్రహించిన సామర్థ్యాలను పేర్కొనండి.
19. మన తీర్పు దినమును గూర్చి మనకు ఎలా తెలుస్తుంది?
20. వారంలో మొదటి రోజున కూడుకోవాలని కొరింథీ సంఘానికి ఎలా తెలిసింది?